ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 28.04.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, ఉపలోకాయుక్తగా BS జగ్జీవన్ కుమార్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.

2. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు లేవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

3. నల్లగొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయిస్తుందని నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

4. ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్లో ప్రధానం చేయనున్నారు.

**LOKAYUKYA:**

తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ A. రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా BS జగ్జీవన్ కుమార్ ఈ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోని రాజభవన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లోకాయుక్త , ఉప లోకాయుక్తలతో ప్రమాణస్వీకారం చేయించారు.

**(Soundbyte- లోకాయుక్త, ఉప లోకాయుక్త)**

A. రాజశేఖర్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అయిదేళ్ళ పాటు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హోదాలో లోకాయుక్త గా కొనసాగుతారు. జిల్లా మాజీ సెషన్స్ జడ్జి BS జగ్జీవన్

కుమార్ అయిదేళ్ళ పాటు ఉప లోకాయుక్తగా కొనసాగుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ప్రభుత్వ సలహాదారులు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో సహా పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**MSL**

**ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత , మాజీ మంత్రి జానారెడ్డి ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా... ఆపరేషన్ కగార్ , మావోయిస్టులతో శాంతి చర్చలు, కాల్పుల విరమణ వంటి అంశాలపై జానారెడ్డితో ముఖ్యమంత్రి చర్చించారు. జానారెడ్డి హోం మంత్రిగా పనిచేసిన సమయంలో మావోయిస్టులతో చర్చలు జరిపారు. ఈ అనుభవం దృష్ట్యా జానారెడ్డి నుంచి ముఖ్యమంత్రి సలహాలు , సూచనలు తీసుకున్నారు. కాగా జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలోని శాంతి చర్చల కమిటీ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి కాల్పుల విరమణ ఒప్పందం పాటించేలా.... కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరింది. ఈ నేపథ్యంలో జానారెడ్డితో సీఎం భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

**పీటీసీ, హైదరాబాద్**

**అప్రకటిత విద్యుత్ కోతలు**

రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు లేవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న వరంగల్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే విద్యుత్ కోతలపై అవాస్తవాలను ప్రచారం చేశారని విమర్శించారు. ఈరోజు హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లో 33/11 విద్యుత్ ఉపకేంద్రానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యుత్ శాఖకి సంబంధించిన సమస్యలపై సమీక్షల్లో

చర్చించి అనేక జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఎక్కడా విద్యుత్ ఇబ్బందులు ఎదురవకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో ధాన్యం కొనుగోళ్లో తాలు పేరుతో కోతలు ఉండేవని , ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు.

**పీటీసి, వరంగల్ జిల్లా**

**తుమ్మల**

నల్లగొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయిస్తుందని వ్యవసాయశాఖ మంత్రి, నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు పలు అభివృద్ధి పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉత్తమ కుమార్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ... జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ భవన విస్తరణ కోసం 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అదనపు భవనాలకు మంత్రులు శంకుస్థాపనలు చేశారు.

**పిటిసి, నల్లగొండ జిల్లా**

**సీతక్క**

ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై ఆ శాఖ మంత్రి సీతక్క ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం వెళ్లినప్పుడే విజయం సాధిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు అంకితభావంతో పని చేయాలని , అన్ని పథకాల అమలును సమీక్షించాలని అధికారులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా బడ్జెట్‌ను వినియోగించాలన్నారు.

**(HYD-PTC)**

**పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 37 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి భవనానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. అలాగే అశ్వారావుపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. అనంతరం భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

**PTC- B.KGM**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**యాదాద్రి పవర్ ప్లాంట్**

నల్గొండ జిల్లా, దామర చర్ల మండలం పీర్ల పాలెంలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఈ తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగింది. వచ్చే నెలలో యూనిట్- 1 ప్రారంభించేందుకు ట్రయల్ రన్ నిర్వహించిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదం కారణంగా విద్యుత్ ప్లాంటులో 600 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి నిలిచిపోయింది. ట్రయల్ రన్‌కు సిద్ధమవుతుండగా ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం. జరిగిన ప్రమాదంపై జెన్ కో అధికారులు విచారణ చేపట్టారు.

**పిటిసి, నల్లగొండ జిల్లా**

**వాతావరణం:**

రాష్ట్రంలో రేపు, ఎల్లుండి గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే స్వల్పంగా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఈరోజు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపుల తో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా, పశ్చిమ విదర్భ నుండి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు కొనసాగిన ఉత్తర, దక్షిణ ద్రోణి ఈరోజు పశ్చిమ విదర్భ నుండి మర ర్వాడ, అంతర్గత కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు కొనసాగుతోంది.

**--------MSL**

**తాగు నీటి సమస్య**

వేసవికాలం దృష్ట్యా నిర్మల్ జిల్లాలో మున్సిపాలిటీలు , గ్రామపంచాయతీల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు జిల్లా అదనపు కలెక్టర్ పైజన్ అహ్మద్ తెలిపారు. తాగునీటి ఇబ్బందులు ఎదురైతే తక్షణమే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలు ఆకాశవాణికి వివరిస్తూ...

**సౌండ్ బైట్ ... జిల్లా అదనపు కలెక్టర్ పైజన్ అహ్మద్**

**పీటీసీ, నిర్మల్**

**పద్మ పురస్కారాలు**

ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్లో ప్రధానం చేస్తారు. దేశంలో కళలు , సామాజిక సేవ , ప్రజా వ్యవహారాలు , శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం , ఇంజనీరింగ్, వాణిజ్యం, పరిశ్రమలు, వైద్యరంగం, సాహిత్యం, విద్య, క్రీడలు మొదలైన రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పద్మ విభూషణ్ , పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ ఏడాది ప్రభుత్వం 139 పద్మ పురస్కారాలను ప్రకటించగా , వాటిలో 7

పద్మ విభూషణ్, 19 పద్మభూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి , ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ పద్మ విభూషణ్ అందుకుంటారు. కాగా పద్మశ్రీ పురస్కారాన్ని మందకృష్ణ మాదిగ , మిరియాల అప్పారావు , కె.ఎల్. కృష్ణ , మాడుగుల నాగఫణిశర్మ , పంచముఖి రాఘవాచార్య అందుకుంటారు.

డెస్క్

**బహిరంగ విచారణ**

మహిళల సమస్యలపై జాతీయ మహిళా కమిషన్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ఈరోజు ప్రజావాణి ఏర్పాటు చేసింది. రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్ కే ద్వార్ – మహిళా జన్ సున్వాయి పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కాగా, ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది.

డెస్క్

**ఈడీ సోదాలు**

భూదాన్ భూముల వ్యవహారంపై రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో భూదాన్ భూముల్లో పాతబస్తీకి చెందిన కొందరు అక్రమంగా లే అవుట్లు వేసి వాటిని విక్రయించినట్లు ఫిర్యాదు అందిన నేపథ్యంలో ఈ సోదాలు పట్టారు.

డెస్క్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.